W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

31-10-2025








## ప్రజలకు అండగా ఉండాలి

మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



### అధిక నీటిమట్టంతో లంక సాగర్


లంకసాగర్ రిజర్వాయర్ వద్ద కూడా నీటి మట్టం 16 అడుగుల గరిష్ఠ స్థాయి దాటుకుని 16 అడుగులు 4 అంగుళాలకు చేరింది. సామర్థ్యం 0.664 టీఎంసీలు పూర్తిగా నిండింది. ఇన్‌ఫ్లో 1,288 క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 516 క్యూసెక్కులుగా నమోదైంది. ఈ జలాశయం పరిసరాల్లోని వాగులు, చెరువులు ఇప్పటికే పొంగి, చుట్టుపక్కల ఉన్న తక్కువ మట్టం పొలాలు నీటమునిగిపోయాయి. జిల్లాలోని మున్నేరు, మోటె రువాగు, కిన్నెరసాని, చిన్నచిన్న చెరువుల్లోనూ నీటి ప్రవాహం పెరిగింది. సత్తుపల్లి, మధిర, వైరా, తల్లంపాడు మండలాల్లో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. రహదారులు కొన్ని చోట్ల తెగిపోవడంతో గ్రామీణ రవాణా తీవ్రంగా దెబ్బతింది.

# ప్రమాద స్థాయిలో జలాశయాలు

- పెరుగుతున్న రిజర్వాయర్ల నీటి మట్టం
- ఆందోళనలో ఖమ్మం రైతులు
- లోతట్టు ప్రాంతాలకు ముప్పు

మొంథా తుఫాన్ ప్రభావం ఇంకా తగ్గక ముందే ఖమ్మం జిల్లా అంతటా జలప్రళయ దృశ్యాలు ఆవహించాయి. ఆకాశం నిండా నల్ల మేఘాలు కమ్ముకొని రాత్రి పగలూ తేడా లేకుండా కురుస్తున్న వర్షాలు ప్రధాన జలాశయాల్లో నీటి మట్టాలను ఉద్ధృతంగా పెరుగుతుంది. పాలేరు, వైరా, లంకసాగర్ రిజర్వాయర్లు కిక్కిరిసిపోయి ప్రమాద సూచిక స్థాయిలకు దగ్గరలో ఉన్నాయి. అనేక వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. జలవనరుల శాఖ అధికారులు గంటగంటకూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రవాహం కొనసాగితే డ్యాం గేట్లను ఎత్తే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

### పెరుగుతున్న నీటి స్థాయిలు



ఖమ్మం జిల్లా మీదుగా కొనసాగిన మొంథా తుపాన్ ప్రభావం కారణంగా అన్ని ప్రధాన జలాశయాల్లో నీటి స్థాయిలు పెరుగుతున్నాయి. గురువారం రాత్రి 9 గంటల సమయానికి తీసిన అధికారిక నివేదిక ప్రకారం, పాలేరు రిజర్వాయర్ గరిష్ఠ స్థాయి 23 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 25.30 అడుగులకు చేరింది. గరిష్ఠ సామర్థ్యం 2.558 టీఎంసీలు, ప్రస్తుత నిల్వ కూడా అంతే స్థాయిలో నమోదయింది. ప్రవాహం తీవ్రంగా ఉండడంతో ఇన్‌ఫ్లో 44,785 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 44,302 క్యూసెక్కులు నమోదయ్యాయి. ప్రవాహం నెమ్మదిగా పెరుగుతుందనే స్థితి కొనసాగుతోంది.




### పార్టీ భవనాలకే ప్రాధాన్యమా?

మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.




### విజిలెన్స్ జీవితంలో భాగం కావాలి

ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి నిజాయతీల అత్యున్నత ప్రమాణా లను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు.




### క్యాన్సర్‌పై అవగాహనను విస్తృతం చేస్తా

హైదరాబాద్‌కు చెఃదిన బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాల వారిచే ,అశ్వారా వుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది.

మహా పత్రిక
ANN తెలుగు

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం, ఈశ్వరమాదారం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురువారం జరిగింది. ఇందులో భాగంగా 29 తెల్ల పశువులకు, 558 నల్ల పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. మొత్తంగా 64 మంది పాడి రైతులకు లబ్ధిచేకూరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్య నారాయణ రెడ్డి, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఖమ్మం డాక్టర్ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి పశువైద్యాధికారి డాక్టర్ ఆర్.నీలకాంత్, కె. స్వరూప (జక్కేపల్లి జీవీఓ), పి.శ్రీనివాసరావు (పాలేరు ఎల్ఎస్ఏ), ఎండీ హమీద్ పాషా (ఈశ్వరమధారం ఎల్ఎస్ఏ), ఏ.స్వరూప (కూసుమంచి ఓఎస్), మాధవ్ (సీఓఎస్), పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రులు గోపి (పెరికాసింగారం), బి.భాస్కర్ రెడ్డి (మల్లాయిగూడెం), కె.లక్ష్మా రెడ్డి(నాయకన్ గూడెం) పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న జీళ్లచెరువు ఊరచెరువు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు(ఊర చెరువు) గురువారం తెల్లవారుజామున అలుగు ఉధృతంగా పారుతుంది. మోంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రోజంతా భారీ వర్షం కురవగా జీళ్ళచెరువు, కేశ్వాపురం, చేగొమ్మ గ్రామాల నుంచి వచ్చిన వరదలకు పెద్ద చెరువు అలుగు పడింది. దీంతో జీళ్లచెరువు–చేగొమ్మ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుంది. రాకపోకలకు కొంత అంతరాయం కలుగుతుంది. ఈ ఏడాదిలో పదోవ సారి అలుగు పారగా అలుగు పై నుంచి వరద ఉధృతంగా ప్రవహించింది. దీంతో రైతులు సాగు చేసిన వరి పంటలు నీటిపాలైయ్యాయి.. రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు చెబుతున్నారు.

## మున్నేరు లోతట్టు వ్రాసులు అప్రమత్తంగా ఉండాలి



**ఖమ్మం,మహా:** మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నియామక పత్రాలు



**సత్తుపల్లి, మహా:** స్థానిక శాసన శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సింగరేణి,టాస్క్ సంస్థలు సంయుక్తంగా ఈనెల 26న రాణి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో అర్హత సాధించిన 15 మంది నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే రాగమయి తన కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన సింగరేణి, టాస్క్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

### మున్నేరు బాధితుల కంటే

# పార్టీ భవనాలకే ప్రాధాన్యమా?

- మున్నేరు వరద ప్రభావితుల గోడును వినండి
- తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం, మహా:** మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి" అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

### రిటైనింగ్ వాల్ పనుల జాప్యంపై ప్రశ్న

మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాది కుటుంబాలు ముంపు ప్రాంతంలో భీతితో జీవనం సాగిస్తున్నారని, వారి కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొణతం లక్ష్మీనారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్రగాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము,వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

మున్నేరు బాధితుల సమస్యలతో పాటు, ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ (తుఫాను) వల్ల జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల నష్టం కేవలం ఆర్థికంగానే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో, పునరావాస కేంద్రాల ఏర్పాటు, ఆహారం, వైద్య సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం వల్లనే బాధితుల భవిష్యత్తు ఇంకా అంధకారంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మహా పత్రిక
ANN తెలుగు

# 3.5 కిలోల గంజాయి స్వాధీనం

## చైతన్య కార్యక్రమం ఫలితంగా మరో విజయం: డీఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన చైతన్య – డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమం ప్రభావంతో ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలుగుతోంది. ప్రజలిచ్చిన సమాచారం మేరకు మణుగూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నివాసముంటున్న చల్లా శ్రీనివాస్ ఇంట్లో గంజాయి నిల్వ ఉంచినట్టు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపి, డీఎస్పీ ఆధ్వర్యంలో పంచుల సమక్షంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాలో చల్ల నరసింహారావు ఇంటి నుంచి 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చల్లా శ్రీనివాస్ తన అన్న కొడుకు చల్లా సతీష్, రేపాకుల సాగర్‌తో కలిసి గంజాయి వ్యాపారంలో పాల్గొన్నట్టు ఒప్పుకున్నాడు. వీరు సీలేరు ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నట్టు తెలిపారు. తాను కూడా అదే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచినట్టు చెప్పాడు. ఈ సందర్భంగా పోలీసులు చల్లా శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అంతకుముందే ములుగు జిల్లా పోలీసులు చల్లా సతీష్, రేపాకుల సాగర్‌లను అరెస్టు చేసినట్టు తెలిసింది. ఈ సోదాల్లో మణుగూరు డీఎస్పీ ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, అనిల్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కానిస్టేబుళ్లు శివ, రాజేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజలకు డిఎస్పి రవీందర్ రెడ్డి విజ్ఞప్తి**

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న చైతన్య యుద్ధంలో భాగస్వాములు కావాలని, ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.



## టీజీఎంఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్ పర్యటన

**బూర్గంపహాడ్ మహా:** భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ గురువారం న టీజీఎంఆర్ఎస్ బూర్గంపాడు గర్ల్స్ పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వసతి గృహం, సిక్ రూమ్, వంటగది, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, ఆర్ట్ రూమ్, వాష్‌రూమ్స్, ప్రొవిజన్ గది మొదలైన వాటిని సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విషయ పరిజ్ఞానం, సాంకేతిక అవగాహన, మా ట్లాడే ఆంగ్ల భాష నైపుణ్యం, సామాజిక చైత న్యం చూసి మెచ్చుకున్నారు. పాఠశాల ప్రిన్సి పాల్ పీ.వి. గీతా జ్యోతి నిబద్ధత, పాఠశాల పరిపాలన పట్ల ఉన్న ఆసక్తిను సబ్ కలెక్టర్ ప్ర శంసించారు. అలాగే బోధన బోధేతర సిబ్బం ది కృషిని అభినందించారు. ఆయన భోజనపు మెనూ, ఆహార నాణ్యతను పరిశీలించి, వార్డె న్, వంట సిబ్బందిని వారి శ్రద్ధ, పరిశుభ్రత, వి ద్యార్థుల పట్ల చూపిన ??్నినికి అభినందించారు. విద్యార్థులకు మరిన్ని లైబ్రరీ పుస్తకాలు ప్రొజెక్టర్ త్వరలో అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విలువైన సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ పర్య టన విద్యార్థులు, ఉపాధ్యాయులందరికీ ప్రేరణాత్మకంగా ఉత్సాహభరితంగా నిలిచింది.



## బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుంది

**మధిర, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో 42% రిజర్వేషన్ సాధించేత వరకు ఉద్యమిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. గురువారం నాడు ఆయన ఖమ్మం జిల్లా మధిర సిపిఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవితో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న బీసీ ఉద్యమాన్ని అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్న బిజెపి నిజస్వరూపాన్ని బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు గమనించాలని, ఇటీవల కొంతమంది కొన్ని పత్రికలు కొంతమంది ఉద్యమకారులు బిసిలకు ఎస్సీలు వ్యతిరేకంగా ఉన్నారని వ్యాఖ్యలు చేస్తున్నారని అది నిజం కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు అనేకమంది ఎస్సీ నాయకులు ప్రొఫెసర్ ఖాసీం డాక్టర్ విశారదన్ మహారాజ్ లాంటి అనేక మంది బీసీ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించి ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న అస్తిత్వ ఉద్యమాలను ప్రస్తుత తరుణంలో బీసీ ఉద్యమానికి బలహీనపరిచేందుకు బిజెపిలోని కొంతమంది కావాలనే ఇలాంటి కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని, ప్రజా ఉద్యమాలు ఏనాటికి అపజయం పాలు కావని అనేది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన ఉద్ఘాటించారు. ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు చట్టసభలో 50% రిజర్వేషన్ సాధించేవరకు మడమ తిప్పని పోరాటం చేస్తామని, 56% గా ఉన్న బీసీలు ఐక్యమైతే గ్రామపంచాయతీ వార్డు మొదలుకొని ప్రధాని వరకు అందరూ బీసీలు అవుతారని బీసీలకు రాజ్యాధికారం చేతికి వస్తే బీసీలకు కావలసిన అన్ని రకాల చట్టాలు అమలు చేసుకుంటారనే విషయాన్ని ప్రతి బీసీ వ్యక్తి గమనించాలని, 2028 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి బీసీ కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి బీసీల సత్తా చాటాలని అందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలి

**బూర్గంపహాడ్ మహా:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా ఎటువంటి తప్పులు లేకుండా చాలా పకడ్బం దీగా తయారు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అ ధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం బూ ర్గంపాడులోని తహశీల్దార్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ కేటగిరీల వారీగా 'ఏ' ని బి.ఎల్.ఓ ఈ యాప్ కు సంబంధించిన అం శాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎస్. ఐ. ఆర్ నిర్వ హణ కోసం చేపట్టిన ప్రిపరేషన్ కార్యాచరణలో పురోగతి ఉండాలని ఆయన అన్నారు. 200 2లో చేసిన ఎస్ఐ ఆర్ తో 2025 స్పెషల్ స మ్మర్ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రి య బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు వేగవంతం చేయాలని ఆయ న అన్నారు. ఎస్ ఐ ఆర్ నిర్వాణ చేసే కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ ఐ ఆర్ డేటా 2025 ఎస్ఐఆర్ డేటాతో సరిచూసుకోవాలని, ఈ రెండు జాబితాలలో కామన్ గా ఉండే పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పనిసరిగా ధ్రువీకరించాలని ఆయన అన్నారు. ఈ శనివారం నాటికి పూర్తిస్థాయిలో ఓటర్ జాబితా మ్యాపింగ్ పూర్తయ్యేలా చూడాలని ఆయన అన్నారు.



## గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

**బూర్గంపాడు మహా:** అకాల వర్షాలు కురు స్తున్నందున మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివ సిస్తున్న గిరిజన కుటుంబాలలోని గిరిజన కు టుంబాలు ముఖ్యంగా గిరిజన గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట డాక్టర్లకు సూచించారు. గురువారం బూర్గం పాడులోని సిహెచ్సి ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అం ది స్తున్న వైద్యం తీరును సిహెచ్సిలో నిర్వహి స్తు న్న రికార్డులు, సిహెచ్సిలోని వార్డులు రోగు ల కు అందుచున్న సౌకర్యాల గురించి రోగుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ సిహెచ్ సి పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందన సిహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన అన్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, సిహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భి ణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. సిహెచ్ సికి వచ్చే రోగుల పట్ల మ ర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలని ఆయన అన్నారు. సిహెచ్సి పరిధిలో పనిచేస్తు న్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగా హన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియ జేయాలని ఆయన అన్నారు.




# ప్రజలకు అండగా ఉండాలి



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
- సిబ్బంది అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**ఖమ్మం,మహా:** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని,



జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## ఎంపీడీఓ అజయ్‌ని సన్మానించిన ఈజీఎస్ సిబ్బంది

**జూలూరుపాడు, మహా:** ఇటీవల మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన పూరేటి అజయ్ ని మండలానికి చెందిన ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఉపాధి హామీ సిబ్బంది నూతన ఎంపీడీఓ అజయ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవికుమార్, సిఓఎస్ కృష్ణ ప్రసాద్, టిఏ రవి, నాగమణి, ప్రసాద్ నాగరాజు, జోధాబాయి వీరభద్రం, ఎఫ్ఏఎస్ మూడు రమేష్, రవి, వీరభద్రం, షరీఫ్, హరికిషన్, బాల్యా, నాగేష్, నాగమణి, లక్ష్మి, జగదీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు నగదు చెక్కుల పంపిణీ

**సత్తుపల్లి,మహా:** ఆడపిల్లకు వివాహం చేసిన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సాయంగా అందించే కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తన క్యాంప్ కార్యాలయంలో ఆడపిల్ల తల్లిదండ్రులకు అందజేశారు. వేంసూరు మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు 25,02,900 లక్షల రూపాయలు ఎమ్మెల్యే చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో ఇతర మంత్రుల సూచనలతో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ప్రభుత్వానికి తెలంగాణలోని ఇతర పార్టీలు సరి రావని ఎమ్మెల్యే అన్నారు. వేంసూరు మండల తాసిల్దార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాల్లో ఆరోగ్య సేవల పర్యవేక్షణ

**ఖమ్మం సిటీ, మహా:** తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఖమ్మం నగరంలోని ముంపు ప్రాంతాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి పర్యటించారు. 47వ డివిజన్‌లోని బొక్కలగడ్డ, మంచికంటినగర్ ఆర్చి, మున్నేరు వొడ్డు ప్రాంతాలను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వరద నీరు త్రాగు నీటి వనరులను కలుషితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. తాజా, వేడి ఆహారం తీసుకోవాలని, ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేసుకోవాలని, గోరువెచ్చని నీరు తాగాలని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనబడితే సమీప వైద్యశిబిరాలను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భనలో మెడికల్ ఆఫీసర్ డా. నాగమణి, హెల్త్ సూపర్వైజర్లు జయపాల్, శారద, ఏఎన్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఐహెచ్ఐపీపై సమీక్షా సమావేశం



**ఖమ్మం సిటీ, మహా:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (ఐహెచ్ఐపీ) పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం ఆమె ఛాంబర్‌లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో కలిసి నిర్వహించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, హెల్త్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా అందుతున్న వైద్యసేవలను కూడా ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని డా. కళావతి బాయి సూచించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, నిర్వాహకులు తమ ఆసుపత్రి వివరాలు, వ్యక్తిగత సమాచారం పేరు, మొబైల్ నంబర్, ఆధార్, ఇమెయిల్, పుట్టినతేది వంటి వివరాలను వైద్యశాఖకు అందజేయాలని కోరారు. ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టుల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్‌షీట్‌లో నమోదు చేయాలని సూచించారు.ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థను సమర్థంగా అమలు చేయడానికి ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య శాఖకు సహకరించాలని ఆమె కోరారు. సమీక్షలో అదనపు డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. చందు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. సుబ్రహ్మణ్యం, స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డీఎస్ఓ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్



**టేకులపల్లి, మహా:** అకాల వర్షానికి పత్తి వరి మిర్చి పంటలు మండల వ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండలంలోని తంగేళ్ల తండా పరిసర ప్రాంతంలో వరి పంటను పరిశీలించి రైతులతో ముచ్చటించారు పంటలో ఉన్న నిలువ నీటిని బయటకు పంపేయాలని దాని ధర మళ్ళీ పన లు లేస్తాయి అని సూచించారు ఉపాధి హామీ లో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మునగ పంట పామ్ ఆయిల్ పంటలను వేసుకోవాలి పశువుల షెడ్డు ఏర్పాటు చేసుకొని పశువులను వ్యాధి భారీ నుండి కాపాడాలని సృష్టించారు ఈ కార్యక్రమంలో డి ఏ ఓ బాబురావు ఏడిఏ లాల్చంద్ ఎం ఏ ఓ అన్నపూర్ణ ఏ ఈ ఓ రమేష్ రైతులు పాల్గొన్నారు.

## ఆర్టిసి అప్రమత్తత అందరి బాధ్యత




**సత్తుపల్లి,మహా:** సంస్థ అప్రమత్తత ఉద్యోగుల సంయుక్త బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత అన్నారు. ఆర్.టి.సి విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్, ఎండి ఆదేశానుసారం గురువారం సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అవగాహన వారం సందర్భంగా సంస్థ ఉద్యోగులు,కార్మికులతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతి ఉద్యోగి అప్రమత్తతను గూర్చిన ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.సాహితి, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్స్, గ్యారేజీ సిబ్బంది, ఏసీడీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన పత్తిని పరిశీలించిన అధికారులు



**నేలకొండపల్లి,మహా:** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు ఆరబెట్టిన పత్తి ని గురువారం అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. మార్కెట్ కు తీసుకొచ్చిన పత్తి తడవటంతో పరిశీలించారు. పత్తి తేమ శాతం ను పరిశీలించగా దాదాపు 50 శాతం వచ్చింది. రైతులకు పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని తేమ శాతం వచ్చేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న తేమ శాతం పరికరం ను రైతులు సద్వినియోగంమ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు. వ్యవసాయాధికారి యం.రాధ. ఏఈవో అరవింద్ పాల్గొన్నారు.

# విజిలెన్స్ జీవితంలో భాగం కావాలి

- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి
- శతాబ్దాలుగా నీతి నిజాయతీల ఆవశ్యకత భారతీయ ఆత్మలో మమేకమై ఉంది
- సాంకేతికత వినియోగంతో పారదర్శకత సులభతర సేవలు
- దోషులను పట్టుకోవడమే కాదు తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్
- సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో విజిలెన్స్ డీజీ శిఖా గోయల్



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా సింగరేణి భవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి నిజాయతీ పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు.

అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయక పోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని నేరం జరగకుండా ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు ధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనను విస్తృతం చేస్తా





**దమ్మపేట ,అక్టోబర్ 30 మహా:** హైదరాబాద్ కు చెఃదిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాల వారిచే ,అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలం లోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడారు. మారుమూల పల్లె ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు ,నిరుపేదలకు క్యాన్సర్ వ్యాదిపట్ల అవగాహన కల్పించడమే ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం గా తెలిపారు. ముఖ్యంగా ప్రాధమిక దశలో ఈ క్యాన్సర్ మహమ్మారిని గుర్తించలేక పోతే అది స్టేజిల వారిగా లోలోపల పెరిగి పోతుందని తెలిపారు. అలాగ పెరిగిన తర్వాత రోగాన్ని గుర్తించడం సులువైన మార్గం ఐనప్పటికీ ,దాని వలన రోగి ప్రాణాలకు ప్రమాదం లేక పోలేదని వివరించారు. రోగ లక్షణాలు తెలుసుకోవడానికి చాలా ప్రత్యేకత కలిగిన , నిష్ణాతులైన వైద్యులు మాత్రమే ఈ క్యాన్సర్ వ్యాదిని గుర్తించగలుగుతారు. ఇది పట్టణ వాసులకే తెలుస్తోంది. కాబట్టి ఈ ప్రాంత ప్రజలకు అంతటి అవగాహన లేనందున ప్రాధమికంగా నిర్ధారణ చేయగలిగితే కొంత వరకు నిరుపేదలకు మేలు చేసిన వారం కాగలమని భావించి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇదే రోగాన్ని పట్టణానికి వెళ్ళి పరిక్షలు చేయించుకోవడానికి వేల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది అంతేకాకుండా రోజుల తరబడి కాలయాపన చేయాల్సి వస్తుంది అన్నారు. అటువంటి ఇబ్బందులు తన నియోజకవర్గ ప్రజలు పడకూడదని సదుద్దేశంతో ప్రజల వద్దకే పరిక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.క్యాన్సర్ గుర్తింపు నిర్ధారణ శిబిరానికి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు విరివిగా వచ్చారు. ఉదయం 9 గం.లకే ఈ శిభిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడంతో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పరిక్షలు చేయించుకున్నారు. అంచనా కంటే ఎక్కువగా రోగులు రావడంతో శిబిరం విజయవంతం ఐనట్లు నిర్వాహకులు భావిస్తున్నారు. దాదాపుగా ఒకో పరిక్ష కు వెయ్యి నుండి రెండు వేల రూపాయలు ఖర్చు ఉంటుందని ,అటువంటి పరిక్ష లు ఒక్కో రోగికి మూడు చేయాలని ,అంటే దాదాపుగా ఒక వ్యక్తి కి ఐదు వేల రూపాయలు విలువ చేసే పరిక్ష లను ఉచితంగా అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.

### ఈ సేవలను విస్తృతం చేస్తాం..

ఈ సేవలను కేవలం వయోవృద్దులకే కాకుండా బాల్య దశలోని విద్యార్థుల కు సైతం పాఠశాల ల్లో ఏర్పాటు చేసి , ప్రాధమిక దశ నుండే క్యాన్సర్ ను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### 50లక్షల వరకు సహకారం అందిస్తా..

ఒక వేళ ఎవరైనా క్యాన్సర్ రోగ బారిన పడి ఆర్ధికంగా చేయూత నందించడానికి ఎమ్మెల్యే గా తనకు యాబై లక్షల రూపాయల వరకు సహకారాన్ని అందించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రాధమిక దశలోనే ఈ వ్యాదినుండి విముక్తి పొంది ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ ,నాయకులు యరగొర్ల రాధాకృష్ణ , తుమ్మల శేషుబాబు ,యర్రా వసంతరావు , మాజీ ఎంపిపి సోయం ప్రసాద్ ,కాకా రమేష్ ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి

## రూ.50వేలు పరిహారం అందించాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



**కారేపల్లి, మహా :** మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్బంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాల్లో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధ్కైర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, సైలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పీఆర్సీ ప్రకటించాలి

**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యా యులకు వేతనాలపై వేసిన పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి, అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయుల తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండిరగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం లను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండిరగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యా యుల పెండిరగ్ బిల్లులైన జీపీఎఫ్ లోన్స్, పార్ట్, ఫైనల్స్, టీఎస్జీఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉసిరికాయలపల్లి భూపోరాటాలకు ఉద్యమగడ్డ



**కారేపల్లి, మహా :** ఉద్యమ నాయకు లను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరి కాయ లపల్లిఅని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటివల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. జరిగింది. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గని జమిలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావు కు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్మి అని, ఆమె స్పూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు.

## వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలి



**నేలకొండపల్లి, మహా:** వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య లు సూచించారు. మండలం లోని సుర్దేపల్లి–పాలారాం వాగు ఉదృతిని గురువారం పరిశీలించారు. రెండు జిల్లాల ప్రజల మధ్య రాకపోకలు లేకుండా కట్టడి చేయాలని...కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ఉదృతి ని ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రజలను అప్రమతం చేయాలని అన్నారు. అవసరమైతే ఏటి పరివాహక ప్రాంతాల ప్రజలను పునారావస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...వరదల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సతీష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, స్థానికులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్బాబా, గడిపూడి రంగారావు, కాకాని లక్ష్మయ్య, కాకర్ల హనుమంతరావు, బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య, షేక్ మున్నా పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందనవసరం లేదు



**నేలకొండపల్లి, మహా:** వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని సుర్దేపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తుపాన్ వలన దెబ్బతిన్న పంటల పై మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పంటలను పరిశీలించినట్లు తెలిపారు. రైతులు ఆధైర్యపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి .వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు.. మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, స్థానిక రైతులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్బాబా తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ జమ వివరాలు అందజేయాలని వినతి.



**మణుగూరు, మహా:** కొత్తగూడెం రీజియన్ పరిధిలోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు చెందిన 2025 మార్చి వరకు పిఎఫ్ జమ వివరాలు అందజేయాలని, పిఎఫ్ వాపస్ కేసులు వేగంగా పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కొత్తగూడెంలో సీఎం పిఎఫ్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, ఇన్స్పెక్టర్ చిరంజీవిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్‌డి నాసర్ పాషా విలేకరులతో మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికులకు 2022 మార్చి వరకు మాత్రమే పిఎఫ్ జమ వివరాలు అందజేశారని, ఆ తరువాతి వివరాలు ఇప్పటి వరకు తెలియలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నల్లా సుదర్శన్, ఎం.శ్రీను, పి.రమేష్, బి.శంకర్, ఎస్.మురళి, ఎ.పండురంగం, జి.అశోక్, ఎం.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, మహా : కారేపల్లిలో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన మసీద్ బజార్ హమాలీ కసగాని రామారావు కుటుంబానికి హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) గురువారం బియ్యం వితరణ చేసింది. హమాలి కసగాని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసిన కారేపల్లి స్టేషన్ బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు కుటుంబసభ్యులను పరామర్శిం 50 కేజీల బియ్యంను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు, తిరపయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు జలాశయం ఉగ్రరూపం







- 24 గేట్లతో పాటు అలుగు నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు
- 25అడుగులకు చేరిన రిజర్వాయర్ నీటిమట్టం
- రాజుపేట వంతెనపై ప్రవహిస్తున్న వరద.. రాకపోకలు నిలిపివేత
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లాకి తలమానకమైన పాలేరు జలాశయానికి వరద పోటెత్తింది. గత ఏడాది తరహాలోనే ఎగువ నుంచి అతి భారీగా వరద జలాశయంకు రావడంతో పాలేరు జలాశయం అలుగు ఉదృతంగా ప్రవహిస్తోంది. దీంతో గతేడాది తరహాలోనే ప్రళయం వస్తుందేమోనని లోతట్టు గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన చెందారు. అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు విరామం లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం తో పాటు తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లో కుండపోత వర్షం కురిసింది. తిరుమలాయపాలెం మండలంలో 10సెం.మీటర్లు, కూసుమంచి మండలంలో 6సెం.మీటర్లు, ఖమ్మం రూరల్ మండలంలో 7సెం. మీటర్లు, నేలకొండపల్లి మండలంలో 5సెం. మీటర్ల వర్షం కురిసింది. దీంతో నియోజకవర్గంలోని అన్ని చెరువులు, వాగులు, కుంటలు పొంగిపోర్లుతున్నాయి. చెరువులు అరుగులు పారుతున్నాయి. అంతే కాకుండా ఎగువ ప్రాంతాలైన మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలల్లో కుండపోత వర్షం కురిసింది. ఆ ప్రాంతాల నుంచి భారీగా వచ్చే వరదతో నియోజకవర్గంలోని ప్రధాన చెరువులు, నదులు పొంగిపొర్లుతున్నాయి.. జిల్లాకే తలమానకమైన రాష్ట్రంలో అతిపెద్ద జలాశయంలో ఒకటైన పాలేరు జలాశయం అలుగు పొంగిపొర్లుతుంది. మహబూబాద్, సూర్యపేట, ఖమ్మం జిల్లాలోని పాలేరు ఎగువ ప్రాంతంలో భారీగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు, పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఆ వరద నీరంతా పాలేరు జలాశయంకు ఒక్కసారిగా చేరుకోవడంతో పాలేరు జలాశయం అలుగు ఉగ్రరూపం దాల్చింది.. దీంతో జలాశయానికి ఉన్న 24 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండగా పాలింగ్ గేట్ల పక్కనే ఉన్న అలుగు పైనుంచి కూడా వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది. కూసుమంచి మండలంలోని పలు చెరువులు అలుగులు పారుతుండడంతో వంతెనలపై వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. రాజుపేట వంతెనపై, కొత్తూరు వంతెనపై, నర్సింహులగూడెం వంతెనపై భారీగా వరద నీరు ప్రవహిస్తుండటంతో పోలీసులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఆ రోడ్డుపై రాకపోకల నిలిపేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని జీళ్లచెరువులోని ఊర చెరువు, కొండలమ్మ చెరువులు గురువారం తెల్లవారుజామున ఉద్ధృతంగా అలుగు పోశాయి.. బుధవారం కురిసిన భారీ వర్షాలకు జీళ్లచెరువు, కేశ్వాపురం, చేగొమ్మ గ్రామాల నుంచి వరద నీరు వచ్చి చేరింది. అలుగు పారడంతో జీళ్లచెరువు–చేగొమ్మ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది, దీంతో రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది.

## పురుగుమందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య



**కారేపల్లి, మహా :** కుటుంబ తగాదాల నేపథ్యంలో బుధవారం పురుగుమందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో చోటు చేసుకుంది. పేరుపల్లికి చెందిన ఘనపారపు కోటేశ్వరరావు(40) బుధవారం ఖమ్మం వెళ్లాడు. అక్కడ కుటుంబ తగాదాల విషయమై మనస్థాపానికి గురైన కోటేశ్వరరావు పురుగు మందు త్రాగి విషయం కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అక్కడి వారిని అప్రమత్తం చేయగా వారు కోటేశ్వరరావు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈవిషయమై ఖమ్మం పోలీస్ స్టేషన్ లో కేసు నమోద్కెంది. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## మెంథో వలన నష్టపోయిన రైతులను గుర్తించండి



**దమ్మపేట, మహా:** మెంథో తుఫాన్ ప్రభావంతో పం టలు నష్టపోయిన రైతాం గాన్ని త్వరగా గుర్తించా లని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారా యణ గురువారం అధికా రులకు సూచించారు. మండల పరిదిలోని గండుగులపల్లి లో ఈ మేరకు వ్యవసాయ శాఖాధికారులతో కొద్దిసేపు మాట్లాడారు. నియోజకవర్గ పరిదిలోని రైతులకు వివిధ పంటలు చేతికి వచ్చే సమయంలో పెను తుఫాను రావడం బాధాకరమని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాల వారిగా ,పంటల వారిగా నష్టపోయిన రైతుల నుండి వివరాలు సేకరించి నివేదిక అందించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ , అశ్వారావుపేట ఏడి .రవికుమార్ తో పాటుగా మండల వ్యవసాయ అధికారి యం.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు సన్నాహాలు



**కొత్తగూడెం రూరల్, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రేగళ్ల క్రాస్ రోడ్ సమీపంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటు చేసేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు లక్షల మంది బంజారా జనాభా కలిగి ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో తుల్జా భవాని జాతర ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ తోపాటు వైస్ చైర్మన్ భానోత్ వీరు నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, గుగులోతు రాజేష్ నాయక్, బానోత్ బాలు నాయక్, బంజారా భవన్ పాల్వంచ భూక్యా చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం




**మణుగూరు, మహా:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యార్థి బంద్ మణుగూరులో విజయవంతంగా ముగిసింది. ఈ బంద్‌లో భాగంగా మణుగూరు మండలంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు చెల్లించకపోతే విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా బలవంతంగా వసూలు చేస్తున్నాయని, ఆ విధానాన్ని ప్రభుత్వం కఠినంగా నియంత్రించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేయించడం విద్యార్థుల హక్కులను నిర్లక్ష్యం చేసినట్లేనని, ఇది దుర్మార్గపు చర్యగా ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందని తెలిపారు.

## తడిసిన ధాన్యం,పత్తి, మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి తడిసిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకే కోనుగోలు చేసి నిలువ దోపిడీ కి పాల్పడుతున్నారని. మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని లెక్క కట్టి మొక్కజొన్న లకు రూ. 2928 పత్తి కి రూ. 10075 , వరి కి 2389 లు మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాలి. మన పాలకులు కార్పొరేట్ కంపెనీల షరతులకు లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు అన్నారు. మండలంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ లో తడిచిన పత్తి, వరి, మొక్కజొన్న, వ్యవసాయ మార్కెట్లోని ప్రభుత్వం తీసుకోవాలి.

## బట్టిపట్టే చదువుకు స్వస్తి పలికి స్కిల్స్ పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు



**ఖమ్మం,మహా:** ప్రతి విద్యార్థి బట్టిపట్టి చదివే విధానాన్నికి స్వస్తి పలికి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మెరుగుపర్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్ లోని ఎన్ఎస్పీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లలో మధ్యాహ్నం 3.00 గంటల నుండి 4.00 గంటల వరకు నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగు విద్యా భోదనను గమనించారు. రెండు, మూడవ తరగతి గదిలో విద్యార్థులను ఎలావున్నాయి రైమ్స్ అని అడిగారు. బోర్డు పై అక్షరాలను వ్రాసి వాటియొక్క ఉచ్చారణ ను విద్యార్థులను అడిగి కలెక్టర్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.

# తుఫాన్ నష్టానికి పరిహారం అందేలా ప్రభుత్వం కృషి



**ఖమ్మం,మహా:** మొంథా తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ లలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని మంత్రి ప్రశంసించారు. మున్నేరు నది 26 అడుగుల ఎత్తుల్లో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పక్కా రిపోర్టు అధికారులు తయారు చేస్తారని మంత్రి తెలిపారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయిన నష్టపోయిన ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 11 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఖమ్మం నగరానికి ఎటువంటి ప్రమాదం ఉండదని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ పూర్తి చేయడంలో ప్రజలు సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దంసలాపురం వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



**అశ్వాపురం.మహా.** ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన అశ్వాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి కిషోర్(39) ఈ నెల 26న మధ్యాహ్న సమయంలో తన ఇంటి నుండి బైక్ పై మణుగూరు వెళ్లి తిరిగి రాలేదు.. దీంతో వారు బంధువులు, తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతుకినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఇతనికి సంబంధించిన వివరాలు గానీ ఆచూకీ గానీ తెలిసినట్లయితే 8712682093 నెంబర్ కు తెలియజేయగలరని సీఐ తెలిపారు.

## నాయకపోడు యువగర్జనతో సంబంధం లేదు



**దమ్మపేట, మహా:** అశ్వారావుపేట నియోజక వర్గ కేంద్రంలో నవంబర్ 2 వ తేదీన తలపెట్టిన "నాయకపోడు మహిళల సాధికారత – అభివృద్ధి " కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలోని నాయకపోడు కులస్థులం దరూ పాల్గొని విజయవంతం చేయాలని జోడో యాత్ర జేసి చైర్మన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మందలపల్లి లో గురువారం ఏర్పాటు చేసిన నాయకపోడు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసి 9 తెగల జేఏసి చైర్మన్ చుంచుపల్లి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2 వ తేదీన దమ్మపేట లో ఏర్పాటు చేసిన "నాయకపోడు యువగర్జనతో " మా కులానికి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, సోమిని శివశంకర ప్రసాదు,తాళ్ళ దుర్గయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బోగి వీరస్వామి, రావుల శ్రీనివాసరావు, దమ్మపేట అశ్వారావుపేట మండల అధ్యక్షులు, రావుల రామకృష్ణ, నారం సీతారాం సింగ్, సంఘ బాధ్యులు పాశం ప్రసాదు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**కల్లూరు,మహా:** కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. అదనపు కలెక్టర్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పంటలను పరిశీలించిన ఏవో సరిత

**ముదిగొండ మహా:** మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పత్తి,మిర్చి,వరి పంట దెబ్బతిన్నాయి.మండలంలోని గోకినేపల్లి,మేడేపల్లి గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిని నేలవాలిన వరి,తడిసిన పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారిని ఎస్ సరిత క్షేత్రస్థాయిలో గురువారం సందర్శించారు.ఈసందర్భంగా పత్తి,వరి పంటలను పరిశీలించారు.కొంతమేరకు పంటలను కాపాడుకునేందుకు రైతులకు ఆమె పలు సలహాలు సూచనలు చేశారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వము నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో ఏఈఓ ఏ మౌనిక పలువుల రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విక్రయించవద్దు

**ముదిగొండ మహా:** మత్తు పదార్థాలైన గుట్కా,అంబార్లు విక్రయించొద్దని ఎస్సైలు గుమ్మడి హరిత,కృష్ణ ప్రసాద్ లు దుకాణదారులకు సూచించారు.సీఐ వడ్డేపల్లి మురళి ఆదేశాల మేరకు ముదిగొండ పాఠశాల,జూనియర్ కళాశాల సమీపన ఉన్న కిరాణా దుకాణాలను గురువారం క్షేత్రస్థాయిలో వారు తనిఖీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత,విద్యార్థులు, చెడు వ్యసనాలకు బానిసై మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.విద్యార్థిని,విద్యార్థులు, పాఠశాల, కళాశాలకు వెళ్లే సమయంలో ఏ ఈవిటీజింగ్ చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు.కళాశాల,పాఠశాల సమీపంలో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పోలీసులు మాదకద్రవ్యాల వ్యాపారంపై తనిఖీలు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన కువ్వారపు సతీష్ కుమార్ (వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్) మరియు 17 సంవత్సరాల మైనర్ బాలుడు చెడు స్నేహాలకు అలవాటుపడి, గంజాయి సేవించడంతో పాటు విక్రయానికి కూడా ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ ఇద్దరూ గత నాలుగేళ్లుగా గంజాయి పీల్చే అలవాటులో ఉండి, ఆంధ్ర–ఒరిస్సా సరిహద్దులోని ఆవులపాక గ్రామానికి చెందిన భగవాన్ అనే వ్యక్తి వద్ద నుంచి అరకిలో గంజాయి కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సత్తుపల్లికి తిరిగి వచ్చి కొంత గంజాయి పీల్చి, మిగిలిన గంజాయిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

**టేకులపల్లి మహా:** మండల కేంద్రంలోని టేకులపల్లి బోడు క్రాస్ రోడ్ సెంటర్ నందు పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్ లకు, ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్ . గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా బోడు క్రాస్ రోడ్ నందు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపాలన్నారు.

## నేడు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, మహా:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నేడు నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పిలుపునిచ్చారు . రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, డెంగ్యూ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యవసరమవుతుందని ఆయన పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి బాధితులకు మన రక్తదానం ప్రాణదానం అవుతుందని ఎస్సై సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆటో డ్రైవర్లు, స్వాములు తదితరులు పాల్గొనాలని అన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు

**కామేపల్లి. మహా:** చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు గల్లంతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది.మండలంలోని గోవిందాల గ్రామానికి చెందిన బానోత్ శ్రీనివాస్ (30) గురువారం తన ఇంటి వద్ద నుండి బయలుదేరి పాత లింగాల చెరువు వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి కాలు జారి వాగులో పడి గల్లంతు అయ్యడని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు అతని కోసం వాగులో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు అతని ఆచూకీ లభించలేదు.